శుక్రవారం, తెలంగాణ
8 ఆగస్టు 2025

# నినాదం

## తెలంగాణ ప్రాంతీయం

నిఖార్సైన జర్నలిజం


## కమలాపురం పాఠశాలలో రక్షా బంధన్



**మంగపేట, ఆగస్టు 7 (నినాదం) :** విద్యార్థుల అందరూ ఐకమత్యంగా ఉండాలని మంగపేట తహసీల్దార్ తోట రవీందర్ అన్నారు. మండలం లోని కమలాపురం జడ్పీ పాఠశాలలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు గడ్డి శ్రీనివాస్ ఆధ్వర్యంలో రక్షాబంధన్ వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మంగపేట తహసీల్దార్ తోట రవీందర్ , డిప్యూటీ తహసీల్దార్ జే.మల్లేశ్వరరావులు ముఖ్య అతిధులుగా విచ్చేశారు. పాఠశాలలోని బాలికలు తహసీల్దార్ తోట రవీందర్, డిప్యూటీ తహసీల్దార్ జే.మల్లేశ్వరరావులకు రాఖిలు కట్టారు. అనంతరం బాలికలు బాలుర అందరికి రాఖిలు కట్టారు. తహసీల్దార్ తోట రవీందర్ మాట్లాడుతూ విద్యార్థుల అందరు ఐకమత్యం గా ఉండాలని, మన సాంప్రదాయాలను కాపాడుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు నర్సింహా రావు , నాగలక్ష్మి, నాగమ్మ, రాజేశ్వరరావు, రవీందర్, విద్యార్థులు పాల్గొన్నారు.

## బాబా ఆలయ ప్రాంగణంలో ఉచిత వైద్య శిబిరం



**చింతపల్లి, ఆగస్టు 7 (నినాదం)** మండల కేంద్రంలోని శ్రీ షిరిడి సాయిబాబా ఆలయ ప్రాంగణంలో గురువారం ఆయుర్వేద ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ ఇందిర రోగులను పరీక్షించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యుడు తడకమళ్ళ శ్రీనివాస్, కొరివి రాధాకృష్ణ, రాములు, తదితరులు పాల్గొన్నారు.

## రాఖీ పండుగ కై ప్రత్యేక బస్సుల ఏర్పాటు



**చింతపల్లి,ఆగస్టు 7 (నినాదం)** అన్నా చెల్లెళ్ల అనుబంధానికి ప్రతీకగా నిలిచే రాఖీ పౌర్ణమి సందర్భంగా మహిళల కోసం ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేసినట్లు దేవరకొండ డిపో మేనేజర్ తల్లాడ రమేష్ బాబు తెలిపారు. ఈనెల 9వ తేదీన మహిళలు అత్యంత ప్రేమ పూర్వకంగా జరుపుకునే రాఖీ పండుగ కోసం మహిళలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా, రెగ్యులర్ గా నడిపే బస్సులతో పాటు అదనంగా మరొక 30 స్పెషల్ ట్రిప్పులను ఏర్పాటు చేయడం జరిగిందని ఆయన చెప్పారు. దేవరకొండ పరిసర ప్రాంత సోదర సోదరీమణులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ప్రత్యేక బస్సుల్లో కూడా మహాలక్ష్మి పథకం వర్తిస్తుందని, అయితే ప్రత్యేక బస్సులలో స్పెషల్ చార్జీ అమలు చేయబడుతుందని ఆయన తెలిపారు. ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు.

## గణితశాస్త్రం నిత్య జీవితంలో ఎంతో అవసరం

### ప్రొఫెసర్ పి. మద్దిలేటి



**సూర్యాపేట జిల్లా ప్రతినిధి ఆగస్టు 7 (నినాదం) :** సమాజంలో గణిత శాస్త్రానికి ప్రాముఖ్యత ఉన్నదని అది నిజ జీవితంలో ఎంతో అవసర మని మహాత్మా గాంధీ యూనివర్సిటీ ప్రొఫెసర్ ఎన్ఎస్ఎస్ రీజినల్ కోఆర్డినేటర్ పి. మద్దిలేటి అన్నారు .గురువారం పట్టణంలోని శ్రీవెంకటేశ్వర డిగ్రీ కళాశాలలో సరళ బీజగణితం పై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గణితం కఠినమని విద్యార్థులు భావించిన ప్రాథమిక సూత్రాలు నేర్చుకుంటే అన్నిటికంటే గణితశాస్త్రం సులభమైనదని తెలిపారు .అదే విధంగా కళాశాల ప్రిన్సిపాల్ కెప్టెన్ డా. వి .వెంకటేశులు మాట్లా డుతూ గణితంలో ప్రతిభ ఉంటే విద్యార్థులు ఎక్కడైనా రాణించగలరని అన్నారు. కార్యక్రమంలో గణిత శాస్త్ర అధ్యాపకులు సుఖేష్, మధుసూదన్,ఎల్లయ్య, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు శాస్త్రీయ దృక్పథం పెంపొందించుకోవాలి

### -డా. ముvvా రామారావు.



**మిర్యాలగూడ ఆగస్టు 7 ( నినాదం)**విద్యార్థులు శాస్త్రీయ దృక్పథం పెంపొందించుకున్నప్పుడే సామాజిక అభివృద్ధి సాధ్యమవుతుందని జన విజ్ఞాన వేదిక జాతీయ కన్వీనర్ డాక్టర్ ముvvా రామారావు అన్నారు. గురువారం చిల్లేపల్లి మహాత్మ జ్యోతిబాపూలే మహిళా గురుకుల కళాశాలలో భారత రాజ్యాంగం శాస్త్రీయ దృక్పథంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ముvvా రామారావు మాట్లాడుతూ విద్యార్థులు చిన్నతనం నుండే సైంటిఫిక్ పరిజ్ఞానాన్ని కలిగి ఉండి అనేక పరిశోధనల వైపు అడుగు వేయాలని అన్నారు. తెలంగాణ విద్యావికాస వేదిక వ్యవస్థాపకులు కస్తూరి ప్రభాకర్ మాట్లాడుతూ రవీంద్రనాథ్ ఠాగూర్ కోరుకున్న అసమానతలు లేని సమాజం గా మారడానికి విద్యార్థులే దిక్సూచి అని, ఆయన స్ఫూర్తితో దేనికి భయపడకుండా స్వేచ్ఛగా జీవించే విలువను చదువు ద్వారా పెంపొందించుకోవాలని అన్నారు. తదనంతరం రవీంద్రనాథ్ ఠాగూర్ వర్ధంతి సందర్భంగా ఆయనకు ఘనంగా నివాళులు అర్పించారు. కార్యక్రమంలో జన విజ్ఞాన వేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కందుకూరి సుదర్శన్, ప్రిన్సిపాల్ అనుకరణ, వైస్ ప్రిన్సిపాల్ సుజాత, టీచర్స్ రమ్య, సంధ్యారాణి, ఇందిరా, మేరీ, విజయ కుమారి తదితరులు పాల్గొన్నారు

## ఆరుగురు పేకాటరాయుళ్ల అరెస్ట్

**దమ్మపేట, ఆగస్టు 7(నినాదం):** మండల పరిధిలోని గండుగులపల్లి బైపాస్ రోడ్డు శివారులో పేకాట ఆడుతున్నారన్న పక్క సమాచారంతో స్థానిక ఎస్సై సాయి కిషోర్ రెడ్డి సిబ్బందితో కలిసి పేకాట స్థావరంపై దాడి చేసి ఆరుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకొని వారి వద్ద నుండి 2800 రూపాయల నగదు రెండు ద్విచక వాహనాలను స్వాధీన పర్చుకున్నారు. ఒక వ్యక్తి పరారిలో ఉన్నాడని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

## గర్భిణీలు ఆహార నియమాలు పాటించాలి

### ఐసిడిఎస్ పిఓ రేఖల మమత

**మిర్యాలగూడ, ఆగస్టు 7 ( నినాదం)**గర్భిణీలు సాధారణ ప్రసవం జరిగేలా ఆహారనియమాలు పాటించాలని మిర్యాలగూడ ఐసీడీఎస్ అర్బన్ ప్రాజెక్టు ఆఫీసర్ రేఖల మమత కోరారు. గురువారం తల్లిపాల వారోత్సవాల్లో మిర్యాలగూడ ఐసిడిఎస్ అర్బన్ ప్రాజెక్ట్ పరిధిలోని ఇస్లాంపురం సెక్టార్ ముత్తిరెడ్డికుంట -3 అంగన్వాడీ కేంద్రం పరిధిలో సిడిపిఓ మమత ఆధ్వర్యంలో వారోత్సవాలు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రాజెక్టు ఆఫీసర్ మమత మాట్లాడుతూ గర్భిణీలు, బాలింతలు, లబ్ధిదారుల కుటుంబ సభ్యులకు గర్భిణీ స్త్రీలు అంగన్వాడీ కేంద్రాలలో అందించే పౌష్టికాహారం సద్వినియోగం చేసుకోవాలని, తగిన ఆరోగ్య పరీక్షలను చేయించుకొని ఎప్పటికప్పుడు తగు జాగ్రత్తలు పాటించాలన్నారు. అదేవిధంగా గర్భిణీ స్త్రీలు నార్మల్ డెలివరీ అయ్యే విధంగా తగు జాగ్రత్తలు పాటించాలని, సిజేరియన్ లు చేయించుకోవడం వలన కలిగే ఇబ్బందులను గురించి, నార్మల్ డెలివరీ వలన కలిగే ప్రయోజనాలను గురించి వివరించారు. గర్భిణీ ప్రసవించిన తర్వాత బిడ్డ



పుట్టిన గంటలోపు ముర్రుపాలు పట్టించాలని, బిడ్డకు ముర్రుపాలు పట్టించడం వలన రోగ నిరోధక శక్తిని కలిగి ఉంటారన్నారు. అదేవిధంగా 6 నెలలు బిడ్డకు కేవలం తల్లిపాలు తప్ప ఎటువంటి ద్రవ పదార్థాలు ఇవ్వకూడదని 6 నెలల తర్వాత తల్లిపాల తోపాటు అదనపు ఆహారాన్ని అందించాలని తెలిపారు. అదేవిధంగా గర్భిణీలు ఎటువంటి జంక్ ఫుడ్స్ కానీ, కూల్ డ్రింక్స్ కూడా తీసుకోకూడదని వివరించారు. కార్యక్రమంలోసెక్టార్ సూపర్వైజర్ కె.నాగమణి, బ్లాక్ కో ఆర్డినేటర్ టీ.కవితఅంగన్వాడీ టీచర్లు నాగమణి, రేహనా, అంజలీదేవిహెల్పర్లు హైమావతి, సైదమ్మ,గర్భిణీ స్త్రీలు, బాలింతలు పిల్లలు తల్లులు పాల్గొన్నారు.

## కొత్తగూడెంలో ఘనంగా ముత్యాలమ్మ బోనాలు

### ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలి: పరంగి రాము

**మిర్యాలగూడ ఆగస్టు 7 ( నినాదం)** నల్లగొండ జిల్లా మిర్యాలగూడ మండలం లోని కొత్తగూడెం గ్రామంలో గ్రామ ప్రజలందరూ ముత్యాలమ్మ పండగ సందర్భంగా శ్రావణమాసంలో జరుపుకునే వనభోజనాల కార్యక్రమమును చిన్న పెద్ద పిల్ల పాపలతో సకుటుంబ సమేతంగా బయలుదేరి గ్రామంలోని కులదైవాలకు గ్రామ దేవతలకు బోనాలు ఎత్తుకొని వెళ్లి మొక్కులు చెల్లించుకోవడం జరిగినది. ఈ సందర్భంగా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ ఉమ్మడి నల్గొండ జిల్లా ఇన్చార్జి. పరంగి రాము



మాట్లాడుతూ గ్రామంలోని ప్రజలందరూ సుఖ సంతోషాలతో పాడి పంటలతో అష్ట ఐశ్వర్యాలతో వర్ధిల్లాలని వచ్చే సంవత్సరం నాటికి గ్రామంలోని ఎస్సీ కాలనీలో ఉన్నటువంటి ముత్యాలమ్మ తల్లి నూతన గుడి నిర్మాణం చేపట్టేటందుకు గ్రామ ప్రజలు అందరూ కలిసి ముందుకు సాగాలని ఘనంగా వేడుకలు నిర్వహించుకోవాలని మనస్ఫూర్తిగా ఆ భగవంతుని కోరుకుంటున్నానని ఈ సందర్భంగా ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామంలోని పెద్దలు ప్రజలు అందరూ తదితరులు పాల్గొన్నారు.

## వ్యవసాయ యాంత్రీకరణకు పనిముట్లకై దరఖాస్తుల స్వీకరణ



**చింతపల్లి, ఆగస్టు 7 (నినాదం)** వ్యవసాయ యాంత్రీకరణలో భాగంగా అందుకు కావలసిన పనిముట్లను సబ్సిడీపై పొందడానికి ఆయా గ్రామాల పరిధిలోని ఏఈఓ లకు రైతులు దరఖాస్తు చేసుకోవా లని మండల వ్యవసాయ శాఖాధికారి శ్రావణ కుమారి తెలిపారు.మండల కేంద్రంలో గురువారం ఆమె మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ, లతో పాటు ఐదు ఎకరాల లోపు గల జనరల్ రైతులకు 50 శాతం, ఇతరు లకు 40శాతం సబ్సిడీతో పనిముట్లను అందజేయడం జరుగుతుందని తెలిపారు. ఈ సందర్భంగా అందుబాటులో ఉన్న పనిముట్ల వివరాలను ఆమె వెల్లడించారు. 131 బ్యాటరీ , ఫ్రూట్, మాన్యువల్, పంపులు,17 పవర్ స్ప్రేయర్ లు,8 రోటవేటర్లు,2 సీడ్ కమ్ ఫర్టిలైజర్ డ్రిల్లర్లు,8డిస్క్ హేరో, కల్టివేటర్, ఎంబీ ప్లవ్, కేజవీల్: ఒక బండ్ ఫార్మర్,ఒక పి టి ఓ.బండ్ ఫార్మర్, ఒక పవర్ వీడర్, 2 బ్రష్ కటర్లు,ఒక పవర్ టిల్లర్, ఒక మైజ్ షెల్లర్, ఒక స్ట్రా బ్యాలెర్స్లు అందుబాటులో ఉన్నట్లు ఆమె తెలిపారు. అందుబాటులో ఉన్న పనిముట్లను సబ్సిడీపై పొందడానికి రైతులు దరఖాస్తు ఫారంతోపాటు పట్టాదారు పాస్ బుక్, ఒరిజినల్ డీడీ, ఆధార్ కార్డు జిరాక్స్, ట్రాక్టర్ పనిముట్ల కోసం ఆర్ సి. బుక్, ఒక పాస్పోర్ట్ సైజ్ ఫోటోతో ఈనెల 15 లోగా దరఖాస్తులను ఆయా గ్రామాల పరిధిలోని ఏఈఓలకు అందజేయాలని ఆమె చెప్పారు. ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు.

## మంత్రి పొంగులేటిని మర్యాదపూర్వకంగా కలిసిన ఎమ్మెల్యే జారె

**దమ్మపేట, ఆగస్టు 7(నినాదం):** చలో ఢిల్లీ కార్యక్రమంలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లపై చేపట్టిన ధర్నాను ముగించుకొని తిరుగు ప్రయాణంలో తెలంగాణ రాష్ట్ర రెవిన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని అశ్వారావుపేట నియోజకవర్గ శాసనసభ్యులు జారె ఆదినారాయణ కాంగ్రెస్ నాయకులతో కలికి వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ క్రమంలో నియోజకవర్గం నెలకొన్న సమస్యల గురించి చర్చించారు. ఈ కార్యక్రమంలో ఆయనతో కాంగ్రెస్ పార్టీ బీసీ నాయకులు పరసా వెంకట్, యరగొర్ల రాధాకృష్ణ, ముళ్ళపూడి వెంకటేశ్వరావు, మల్లెల నరసింహారావు, మడకం రాజేష్, చీకటి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.



## ప్రముఖ సినీ ఆర్టిస్ట్ సుబ్బరాయ శర్మను కలిసిన దమ్మపేట ప్రజా ప్రెస్ క్లబ్ సభ్యులు



**దమ్మపేట, ఆగస్టు 7(నినాదం):** తన కుటుంబ సభ్యులతో గడపడానికి మందలపల్లి విచ్చేసిన ప్రముఖ సినీ హాస్య నటుడు ఉప్పలూరి సుబ్బరాయ శర్మను దమ్మపేట మండల ప్రజా ప్రెస్ క్లబ్ సభ్యులు గురువారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ప్రజా ప్రెస్ క్లబ్ చైర్మన్ షేక్ దస్తగిర్ మాట్లాడుతూ సుబ్బరాయ శర్మ నటించిన అనేక చిత్రాల గురించి ప్రస్తావించారు. వాటిలో మాయలోడు, వినోదం సినిమాల్లో మీరు పండించిన హాస్యం ఇప్పటికి మరువలేనిదని కొనియా డారు. రానున్న రోజుల్లో కూడా ఇంతటి హాస్యాన్ని ప్రేక్షకులకు అందిం చాలని, ప్రస్తుతం సినీ ప్రేక్షకులు డైలామాలో ఉన్నారని, పూర్వం లాగ మళ్ళీ హాస్యం మిళితమైన చిత్రాలు రావాలని అయన ఆకాంక్షించారు. ఈ క్రమంలో సినీ నటుడు సుబ్బరాయ శర్మ మాట్లాడుతూ ఇన్ని సంవత్సరాలుగా తాను నటించిన సినిమాలలో కొన్ని మర్చిపోయానని ఈరోజు మీరు గుర్తుచేసి నన్ను ఆనందానికి గురి చేశారని ఆయన సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రెస్ క్లబ్ చైర్మన్ షేక్ దస్తగిర్ తో పాటు క్లబ్ సెక్రటరి బజ్జూరి శ్రీనివాసరావు, మేకల ఉపేంద్ర, షేక్ ఖాసీమ్, తదితరులు పాల్గొన్నారు.

## సిపిఐ శతాబ్ది ఉత్సవాలను విజయవంతం చేయండి

### రాష్ట్ర మహాసభల వాల్ పోస్టర్ ఆవిష్కరణ

### సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆదర్ శ్రీనివాస్



**భీమదేవరపల్లి ఆగస్టు 7 (నినాదం న్యూస్):** కమ్యూనిస్టు పార్టీ ఆఫ్ ఇండియా శతాబ్ది ఉత్సవాలను విజయవంతం చేయాలని రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆదర్ శ్రీనివాస్ అన్నారు. గురువారం రోజు హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం ముల్కనూర్ లోని అంబేద్కర్ కూడలి వద్ద పార్టీ శతాబ్ద ఉత్సవాల గోడపత్రికను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఆదరి శ్రీనివాస్ మాట్లాడుతూ,భారత కమ్యూనిస్టు పార్టీ తెలంగాణ రాష్ట్ర నాల్గవ మహాసభలు మేడ్చల్ జిల్లాలో ఈనెల20. 21 .22వ తేదీలలో జరుగుతున్నాయి మహా సభల కమ్యూనిస్టు పార్టీ ఏర్పడి 100 సంవత్సరాల సందర్భంగా ఈ మహా సభలో అత్యంత ప్రాముఖ్యత ఏర్పడినది వంద సంవత్సరాల్లో కమ్యూనిస్టు పార్టీ చరిత్ర పార్టీ పోరాటాలు దేశ స్వతంత్ర ఉద్యమంలో అదేవిధంగా తెలంగాణ సాయుధ పోరాటంలో పార్టీ చేసిన పనులను స్మరిస్తూ భవిష్యత్తులో పార్టీని ప్రజల్లో తీసుకెళ్లడానికి అవసరమయ్యే ఆలోచనలు చేసి పార్టీని భవిష్యత్తులో పార్టీని మరింత ప్రజల్లో తీసుకెళ్లి బలమైన ఉద్యమాలు నిర్వహించి ప్రజా సమస్యల పరిష్కా రం కోసం తీర్మానాలు చేస్తుందని తీర్మానాలు చేస్తుందని ఆయన చెప్పారు అదేవిధంగా రాష్ట్రంలో పేదలు వేసుకున్న గుడిసెలకు పట్టాలు ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు గుడిసెలకు పట్టాలు ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యురాలు మంచల రమాదేవి జిల్లా కౌన్సిల్ సభ్యులు కొంగల రామచంద్రారెడ్డి మం డల కార్యదర్శి ఆదరి రమేష్ నాయకులు సుంచు కుమారస్వామి కవ్వంపల్లి కిషన్ చిలుక శ్రీను బోడ బాలరాజు సరిత తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల నిర్వహణకు ఓటరు జాబితా కీలకం

**నూతనకల్ ఆగస్టు 7నినాదం:** ఎన్నికల నిర్వహణకు ఓటరు జాబితా కీలకమని ఓటరు జాబితా తయారీలో అధికారులు అప్రమత్తంగా ఉండాలని డిఎల్పిఓ నారాయణరెడ్డి అన్నారు.పలు డెవలప్మెంట్ పనులు అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సునీత,ఎంపీవో శశికళ, పంచాయతీ కార్యదర్శులు, కంప్యూటర్ ఆపరేటర్లు, పాల్గొన్నారు.



# సామాజిక జీవితాన్ని అక్షరబద్ధం చేసిన యశోదారెడ్డి

## పాకాల యశోదారెడ్డి జయంతి

**ఆమె తెలంగాణ గర్వించ దగిన సాహితీ మూర్తి. తెలంగాణ సజీవ భాషను తన రచనల్లో వాడి పలువురి మన్ననలు పొందిన సాహితీవేత్త. ఆకాశవాణిలో తెలంగాణ మాండలికంలో ప్రసంగం చేసిన తొలి రచయితగా పేరు గడించారు. తెలుగు ప్రాచీన సాహిత్యంపై ఆమె చేసిన ప్రసంగాలు బహు పండిత ప్రశంసా పాత్రాలు అయినాయి. ఆమె పలు రచనలు మన్ననలకు నోచుకున్నాయి. ఆమే ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర అధికార భాషా సంఘం అధ్యక్షురాలుగా పని చేసి గుర్తింపు పొందిన పాకాల యశోదారెడ్డి."పాకాల యశోదారెడ్డి సంస్కృతాంధ్ర భాషల్లో విదుషీ మణి, పరిశోధకురాలు, సాహిత్య విమర్శకురాలు. వచన కవిత్వం కూడా వ్రాసారు. . ఆమె వేదికలమీద అనర్గళంగా ఉపన్యసించి మంచి వక్తగా పేరు తెచ్చుకున్నారు. ఆమె వాగ్ధాటికి శ్రోతలు తన్మయులయ్యే వారు. అచ్చమైన తెలుగు, సుదీర్ఘమైన సంస్కృత సమాసాలతో కూడిన ప్రసంగాలు విన ఇంపుగా ఉండేది. ఆమె దివాకర్ల వేంకటవధాని శిష్యురాలు. 1950 దశకారంభం నుంచే ఆమె ఆలిండియా రేడియోలో "మహాలక్ష్మి ముచ్చట్లు" అని వినిపించేది.**

యశోదా రెడ్డి (ఆగష్టు 8, 1929 – అక్టోబర్ 7, 2007) ప్రముఖ రచయిత్రి. ఉస్మానియా విశ్వ విద్యాలయం తెలుగు శాఖలో ఆచార్యులుగా పనిచేసి, పదవీ విరమణ గావించారు. పలు సాహిత్య విమర్శనా గ్రంథాలు రాశారు. కథా సంపుటాలను వెలువరించారు. పాకాల యశోదారెడ్డి 1929, ఆగష్టు 8 న పాలమూరు జిల్లా ( నాగర్‌కర్నూల్ జిల్లా), బిజినేపల్లిలో సరస్వతమ్మ, కాశిరెడ్డి దంపతులకు ఆమె జన్మించారు. యశోదారెడ్డి మూడవ తరగతి వరకు మహబూబ్ నగర్ లో, ఉన్నత పాఠశాల విద్యను హైదరాబాద్, నారాయణగూడ లోని బాలికల ఉన్నత పాఠశాలలోను పూర్తి చేశారు. రాజబహద్దూర్ వెంకట్రామిరెడ్డి ప్రోత్సాహంతో కళాశాల విద్య కొనసాగించి, ఉస్మానియా విశ్వ విద్యాలయం నుండి తెలుగు, సంస్కృత భాషలలో స్నాతకోత్తర విద్య పూర్తి చేశారు. జర్మన్ భాషలో, భాష శాస్త్రంలో డిప్లొమా చేశారు. ఉస్మానియా విశ్వ విద్యాలయం లోనే తెలుగులో హరివంశాలు" అను అంశంపై పరిశోధన చేసి డాక్టరేట్ పట్టా పొందారు. 1976లో అలీఘర్ విశ్వ విద్యాలయం నుండి డి.లిట్ అందుకున్నారు. యశోదారెడ్డికి హిందీ, ఉర్దూ, కన్నడ భాషల్లో ప్రావీణ్యంతో పాటు, జర్మన్ భాష తో కూడా పరిచయం ఉండేది. ఆమె భర్త ప్రపంచ ప్రఖ్యాత చిత్రకారుడు పి. టి. రెడ్డి గా సుపరిచితులైన పాకాల తిరుమల్ రెడ్డి. జె.జె.ఆర్ట్ కళాశాలలో చదువుకుని, కొన్నాళ్ళు లాహోర్లో పనిచేసి హైదరాబాదు తిరిగి వచ్చిన తిరుమలరెడ్డి, ఆమె వక్తృత్వ ప్రతిభను చూసి, పి.టి.రెడ్డి ఆకర్షితుడై 1947లో ప్రేమ వివాహం చేసుకున్నారు. తిరుమల్ రెడ్డి గీసిన అనేక చిత్రాలకు ఆమే స్ఫూర్తి. యశోదారెడ్డి కూడా స్వతహాగా కళాపిపాసి. ఆమె రకరకాల ఇత్తడి విగ్రహాలను హాబీగా సేకరించే వారు. పి.టి రెడ్డి సాంగత్యంతో వాటిలోని కళానైపుణ్యాన్ని, వైటభవాన్ని ఆమె గుర్తించ గలిగేవారు. భర్త చిత్రకళా ప్రదర్శన ఏర్పాటు చేసినపుడు ఒక కార్యకర్తగా పని చేసి అది విజయవంతం అయ్యేందుకు దోహదపడేది.

1955లో హైదరాబాద్, కోఠి మహిళా కళాశాలలో అధ్యాపకురాలిగా ఉద్యోగ జీవితం ప్రారంభించారు. తరువాత రీడర్గా, ప్రొఫెసర్గా ఉస్మానియా విశ్వ విద్యాలయంలో పనిచేసి, ఎందరో పరిశోధకులకు మార్గదర్శియై, 1989లో పదవీ విరమణ పొందారు. ఆమె ధర్మశాల, ఎచ్చమ్మ కథలు తదితర కథా



సంపుటాలను వెలువరించారు. యశోదా రెడ్డి వందకు పైగా కథలు వ్రాసినా వాటిలో 63 మాత్రమే పుస్తక రూపంలో రావడం జరిగింది. ఆమె ప్రచురించిన మూడు కథా సంపుటాల్లో, మావూరి ముచ్చట్లు (1973) కథా సంపుటి 1920-40 నాటి తెలంగాణ గ్రామీణ జీవన విధానాన్ని చిత్రీకరిస్తే, ఎచ్చమ్మ కథలు (1999) 1950-70 నాటి తెలంగాణ సంస్కృతికి ప్రతీకలు, ధర్మశాల (2000) కథా సంపుటి 1980-1990 నాటికి తెలంగాణ సమాజంలో వచ్చిన మార్పులకు దర్పణం పట్టింది. ఈ మూడు కథా సంపుటాల్లో ఈమె తెలంగాణ భాషను, యాసను, సంస్కృతిని, సామాజిక జీవితాన్నిఅక్షర బద్ధం చేశారు. మావూరి ముచ్చట్లు, ఎచ్చమ్మ కథలు, పాలమూరు జిల్లా మాండలికంలో వ్రాస్తే, ధర్మశాల కథా సంపుటిని మాత్రం వ్యవహారిక తెలుగు భాషలో లిఖించారు.

యశోదారెడ్డి కథలు తెలంగాణ జనజీవన సంస్కృతిను, తెలంగాణా మాండలిక నుడికారానికి అద్దం పడతాయి. ఎచ్చమ కథలకు ముందుమాటలో "ఒక జాతి సంస్కృతిలో ఆ జాతి జీవన విధానం ప్రతిఫలిస్తుంది. ఈ సంస్కృతీ సర్వస్వం ఆ జాతి భాషలో నిక్షిప్తమై జీవిస్తుంది. ఆ భాష ఆ జాతికి ప్రత్యేకమైన ఆచార వ్యవహార, ఆర్థిక, రాజకీయ, సామాజిక మూలధాతువులను జీర్ణించుకొని రససిద్ధిని పొంది జాతీయాల్లో, పలుకుబళ్లలో, సామెతల్లో పొందుపడి ప్రభుత్వాన్ని నెరుపుతుంది. ఒక భాషలో ఒక నానుడి కానీ, సామెత కానీ, జాతీయం కానీ అలవోకగా పుట్టదు. ఆయా జాతీయులు, తలలు పండినవారి అనుభవాన్ని వీడబోసి నిగ్గుదేల్చిన సారమే ఈ నుడికారపు ఇంపుసొంపులు. అందుకే అవి భాషకు జీవనాడి. ప్రాణ ధాతువుల వంటివి అని అభిప్రాయడిన యశోదారెడ్డి...తన కథల నిండా తెలంగాణ నుడికారపు సొంపులకు పెద్దపీట వేశారు.

యశోదారెడ్డి కథారచయిత్రిగానే కాకుండా కవయిత్రిగా కూడా ప్రసిద్ధులే. ఆమె రాసిన కవితలు అనేక పత్రికలలో ముద్రించ బడ్డాయి. స్వయంగా తానే తన కవితలను ' ఉగాదికి ఉయ్యాల , భావిక అనే రెండు సంపుటాలగా వెలువ రించారు. మలేషియాలో జరిగిన తెలుగు సమ్మేళనంలో కవయిత్రిగా పాల్గొని, ప్రశంసలందు కున్నారు. పారిజాతా పహరణం, ఉత్తర హరివంశం, తెలుగు సామెతలు, ఆంధ్ర క్రియా స్వరూపమణి దీపిక మొదలగు పుస్తకాలకు సంపాదకత్వం వహించి, విలువైన పీఠికలను రాసి, వెలువరించారు. ఆంధ్ర ప్రదేశ్ సాహిత్య అకాడమీ, లలిత కళా అకాడమీ, సంగీత అకాడమీలలో సభ్యురాలిగా పని చేశారు. ఆంధ్ర సారస్వత పరిషత్, జానపద కళా సాహిత్య సంస్థలతో ఆమెకు అనుబంధం ఉండేది. యశోదారెడ్డి 2007, అక్టోబర్ 7 న హైదరాబాదులో మరణించారు.


రామ కిష్టయ్య సంగన భట్ల...
9440595494

# ఆగస్టు 11న జాతీయ నులిపురుగు నివారణ దినం

**మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా టాస్క్ ఫోర్స్ సమావేశం**
**పిల్లల్లో సాధారణంగా కనిపించే ఆరోగ్య సమస్య**
**వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ ఉమా గౌరి**




**మేడ్చల్ మల్కాజిగిరి ప్రతినిధి, ఆగస్టు7,(నినాదం):** జిల్లాలో జరగబోయే జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవాన్ని (జాతీయ దేవార్మింగ్ డే- ఎన్ డిడి) పురస్కరించుకొని గురువారం జిల్లా అదనపు కలెక్టర్ రాధిక గుప్తా అధ్యక్షతన, సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం, అంతాపల్లి కాన్ఫరెన్స్ హాల్‌లో జిల్లా టాస్క్‌ఫోర్స్ (డిటిఎఫ్) సమావేశం నిర్వహించబడింది. సభ ప్రారంభంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ సి ఉమా గౌరి, నులిపురుగుల నివారణ కార్యక్రమ ప్రాధాన్యతను వివరిస్తూ మాట్లాడుతూ %-% పిల్లల్లో సాధారణంగా కనిపించే పేగు పురుగులు (సాయిల్ ట్రాన్స్మిటడ్ హెలిమెంట్స్- ఎస్ టీహెచ్) వల్ల కలిగే ఆరోగ్య సమస్యల నివారణకు ఈ కార్యక్రమం ముఖ్యమని తెలియజేశారు. అల్బెండాజోల్ మాత్రల ద్వారా పిల్లల ఆరోగ్యాన్ని మెరుగుపరిచే ఈ కార్యక్రమం 11 ఆగస్టు 2025న జరగనుంది, అలాగే లబ్ధి పొందని వాళ్ళు ఉద్దేశంతో 18 ఆగస్టు 2025న మాప్-అప్ డేగా నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ శ్రీమతి రాధిక గుప్తా గారు మాట్లాడుతూ %-% మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలోని అన్ని పాఠశాలలు అంగన్‌వాడీల్లో చదువుతున్న పిల్లలు ఈ కార్యక్రమం ద్వారా లబ్ధి పొందేలా ఆరోగ్య, పాఠశాల విద్య, మహిళాభివృద్ధి మరియు శిశు సంక్షేమ శాఖలు సమన్వయంతో ముందుకు రావాలన్నారు. ప్రభుత్వ మరియు ప్రైవేటు విద్యాసంస్థలతో పాటు అంగన్‌వాడీల నుండి లక్షల మంది పిల్లలకి అల్బెండాజోల్ మాత్రలు అందేలా ఏర్పాట్లు చేయాలని, మాప్-అప్ డే ద్వారా మిగిలిన వారిని చేరవేయాలని సూచించారు.
ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి ఆరోగ్య, విద్య, మహిళా, శిశు సంక్షేమ శాఖల మధ్య కార్యాచరణాత్మక సమన్వయం, చొరవతో సహకారం అవసరమని టాస్క్‌ఫోర్స్ స్పష్టం చేసింది. జిల్లాలోని ప్రతి పిల్లవాడిని చేరుకోవడం ద్వారా గరిష్ట కవరేజీ సాధించాలనే లక్ష్యాన్ని ముందుంచారు.
అంతేకాక, నులిపురుగుల వ్యాప్తి నివారణలో భాగంగా జిల్లాలోని అన్ని ప్రాంతాల్లో నిఘాను బలోపేతం చేయడం, సమాచారం, విద్య, కమ్యూనికేషన్ (ఐ ఈ సి) చర్యలు, ప్రజల్లో అవగాహన పెంపుదల, పబ్లిక్ లొకేషన్లలో స్క్రీనింగ్ నిర్వహణ, ప్రభుత్వ, ప్రైవేట్ సెక్టార్ల నుండి హెచ్ ఎం ఐ ఎస్ కు యాక్టివ్ రిపోర్టింగ్ ఉండేలా చర్యలు తీసుకోవాలని జిల్లా వైద్యాధికారి డా. సి ఉమా గౌరి సూచించారు.

# 'కలివి వనం' ప్రేరణాత్మకమైన సినిమా

**ఇలాంటి సినిమాలను ప్రతి ఒక్కరు ఆదరించాలి**
**పిఎసిఎస్ చైర్మన్ దేవర వెంకటరెడ్డి, డీసీసీ ఉపాధ్యక్షులు ఆగిరెడ్డి,**
**చేతుల మీదుగా, ఆడియో సాంగ్ ఆవిష్కరణ**
**చేవెళ్ల కేజిఆర్ గార్డెన్‌లో వివేకానంద కళాశాల ఆధ్వర్యంలో,**
**ఆడియో సాంగ్ రిలీజ్ వేడుక**



**చేవెళ్ల ఆగస్టు 07( నినాదం):** "కలివి వనం" సినిమా ఒక మంచి సామాజిక సందేశం ఇచ్చే సినిమా అని చేవెళ్ల పిఎసిఎస్ చైర్మన్ దేవర వెంకటరెడ్డి, డిసిసి ఉపాధ్యక్షులు ఆగిరెడ్డి అన్నారు. గురువారం చేవెళ్ల పట్టణ కేంద్రంలోని కెసిఆర్ గార్డెన్ లో వివేకనంద కళాశాల ఆధ్వర్యంలో "కలివి వనం" సినిమా ఆడియో సాంగ్ ఫ్రీ రిలీజ్ ను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పిఎసిఎస్ చైర్మన్ దేవర వెంకటరెడ్డి, డిసిసి ఉపాధ్యక్షులు ఆగిరెడ్డి పాల్గొన్నారు. కలివివనం మూవీ కి రాజ్ నరేంద్ర దర్శకత్వం వహించగా, రంగారెడ్డి జిల్లా చేవెళ్ల మండలం లోని, గుండాల గ్రామానికి చెందిన మల్లికార్జున్ రెడ్డి, షాబాద్ మండలం చందనవెల్లి గ్రామానికి చెందిన విష్ణువర్ధన్ రెడ్డి నిర్మాతలుగా రూపొందించారు లేడీ ఓరియంటల్, గా రూపొందించిన సినిమాలో నాగ దుర్గ, ప్రత్యేక పాత్ర పోషించగా, చేవెళ్ల మండలంలోని పామేన గ్రామానికి చెందిన బిత్తిరి సత్తి (అలియాస్ రవి) ప్రత్యేక పాత్రలో అలరించనున్నారు. ఈ నేపథ్యంలో వారు మాట్లాడుతూ "కలివి వనం" సినిమా మంచి సందేశాత్మక సినిమా అని, అడవులు, నదులు,పర్యావరణ వ్యవస్థను రక్షించడం మానవుల ప్రాథమిక బాధ్యత అనేది ఈ సినిమా ఉద్దేశం అని తెలిపారు. ప్రతి ఒక్కరూ పర్యావరణం పట్ల స్పృహను కలిగి ఉండాలని అన్నారు. కుటుంబం, స్నేహం,సామూహిక స్పృహ వంటి భావనలతో పాటు ఇది ఒక 'ప్రేరణాత్మకమైన' సినిమాని ఇలాంటి సినిమాలను ప్రతి ఒక్కరూ ఆదరించాలని. అన్నారు. ఇలాంటి సినిమాను తెరకెక్కించిన, డైరెక్టర్ రాజ్ నరేంద్ర, ను అభినందించారు. చేవెళ్ల ప్రాంతం నుంచి, అతి చిన్న వయసులో కలివి వనం సినిమాకు నిర్మాతగా, నిర్మాణ రంగంలోకి అడుగుపెట్టిన మల్లికార్జున్ రెడ్డి, విష్ణువర్ధన్ రెడ్డి లను ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో వివేకానంద కళాశాల ప్రిన్సిపల్ జైపాల్ రెడ్డి, కలివివనం సినిమా ప్రధాన పాత్ర దారుడు గాంధీ చేవెళ్ల మండల యువజన మాజీ అధ్యక్షుడు మధ్యల శ్రీనివాస్ సినిమా బృందం, వివేకానంద కళాశాల విద్యార్థులు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# అమెరికా నిర్బంధానికి వ్యతిరేకంగా పోరాడుతున్న క్యూబా ప్రజలకు అండగా ఉందాం

**క్యూబాకు సంఘీభావంగా విరాళాలు ఇవ్వండి**
**సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలడుగు భాస్కర్**



**కుత్బుల్లాపూర్, ఆగస్టు 7 (నినాదం) :** అమెరికా నిర్బంధానికి వ్యతిరేకంగా పోరాడుతున్న క్యూబా ప్రజలకు అండగా ఉండాలని కార్మిక వర్గ అంతర్జాతీయతను చాటి క్యూబాకు సంఘీభావంగా సిఐటీయు జీడిమెట్ల క్లస్టర్ కమిటీ ఆధ్వర్యంలో సూరారం డివిజన్ షాపూర్ నగర్ మార్కెట్లో సహాయ నిధి వసూలు చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి పాలడుగు భాస్కర్, సిఐటియు మేడ్చల్ జిల్లా అధ్యక్షులు ఎర్ర అశోక్ మాట్లాడుతూ అమెరికాకు 90 మైళ్ళ దూరంలో ఉన్న చిన్న ద్వీపం క్యూబా. కోటి 15 లక్షల జనాభాతో 1959లో సోషలిస్టు దేశంగా క్యూబాను ప్రకటించుకుంది. గత 60 ఏళ్లుగా అమెరికా దాస్టికాన్ని ఎదిరించి నిలబడుతున్నది విప్లవం విజయవంతమైన తెల్లారి నుండే క్యూబా పై అమెరికా ఆంక్షలు విధించడం ద్వారా క్యూబా ప్రజల స్ఫూర్తిని దెబ్బతీయాలని అమెరికన్ పాలకులు ప్రయత్నం చేస్తుంటే 60 ఏళ్లుగా అమెరికన్ సామ్రాజ్యవాద ఆంక్షలుకు వ్యతిరేకంగా క్యూబా ప్రజలు పోరాడుతూనే తమ దేశాన్ని ముందుకు తీసుకుపోతున్నారు. సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా పోరాడుతున్న క్యూబా ప్రజలకు సిఐటియు ఆవిర్భావం నుండి ధన, వస్తు రూపాల్లో అనేకమార్లు క్యూబా ప్రజలకు అందించడం జరిగింది. మనదేశంలోని నేషనల్ కమిటీ ఫర్ సాలిడారిటీ విత్ క్యూబా కమిటీలో సిఐటియు కూడా భాగస్వామిగా ఉండి కార్మిక సంస్థగా అంతర్జాతీయతతో పని చేస్తూ ప్రపంచ కార్మిక వర్గానికి అండగా నిలబడుతుందన్నారు. దాంట్లో భాగంగానే సిఐటియు అనుబంధంగా ఉన్న అన్ని సంఘాలు, కమిటీలు, నాయకులు ఆగస్టు 2 నుండి 10 వరకు కార్మిక వర్గం నుండి క్యూబా సంఘీభావ నిధిని వసూలు చేసి సోషలిస్ట్ క్యూబాకు అందించి అమెరికా సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా పోరాడుతున్న క్యూబాకు అండగా ఉండాలని కార్మిక వర్గం ఎప్పుడు అంతర్జాతీయ తత్వంతో ఉంటుందని వారు పేర్కొన్నారు. మన రాష్ట్రంలో అన్ని రంగాల కార్మికులు క్యూబా పై అమెరికా సామ్రాజ్యవాదం విధిస్తున్న ఆంక్షలకు వ్యతిరేకంగా గొంతు ఎత్తడమే కాకుండా ప్రతిరంగంలోని ప్రతి కార్మికుడు క్యూబాకు ఆర్థికంగా సంఘీభావ నిధిని అందించడం మన కర్తవ్యం గా భావించాలని సూచించారు. మన రాష్ట్రంలో వసూలు చేసిన నిధిని క్యూబా ప్రజలకు అవసరమైన విద్యుత్ జనరేటర్స్, నిత్యవసర సరుకులు, మందులు వంటివి క్యూబాకు అందించాలని భారతదేశ ప్రభుత్వ రంగ పరిశ్రమల నాశనం వెనుక అమెరికా హస్తం ఉందని మన కార్మిక చట్టాల రద్దుకు అమెరికా ఒత్తిడిలే కీలకం అని ఆగ్రహం వ్యక్తం చేశారు. అమెరికా వల్లే భారతీయ పరిశ్రమలెన్నో విలవిల్లాడి మూతపడుతున్నాయి. రాష్ట్రంలోని ప్రతి కార్మికుడు సామ్రాజ్యవాద వ్యతిరేక పోరాటంలో భాగం కావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జీడిమెట్ల క్లస్టర్ అధ్యక్ష కార్యదర్శులు పసుల అంజయ్య, రమేష్ సిఐటియు కుత్బుల్లాపూర్ మండల కార్యదర్శి కీలుకాని లక్ష్మణ్, కృష్ణ, ఖలీల్ తదితరులు పాల్గొన్నారు.

# సీఐ శంకర్ కుమార్ నాయక్‌కు ఘన సన్మానం



**మహేశ్వరం, ఆగస్టు 8 (నినాదం న్యూస్) :** రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం బాలాపూర్ మండలం మీర్ పేట్ బంజారా వెల్ఫేర్ అసోసియేషన్ కాలనీ వాసుల ఆధ్వర్యంలో గురువారం మీర్ పేట్ పోలీస్ స్టేషన్ సిఐ శంకర్ కుమార్ నాయక్ కు మర్యాదపూర్వకంగా కలిసి మీర్ పేట్ సిఐ గా నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఆయనను ప్రత్యేక శుభాకాంక్షలు తెలుపుతూ, పూలమాలలు వేసి, పూల బొక్కె అందజేస్తూ, మిఠాయిలు తినిపిస్తూ, శాలువతో ఘనంగా సన్మానించారు. బోనాల వేడుకలు అత్యంత వైభవంగా సామరస్యంగా వేడుకలు జరిగాయి. ప్రతి అకేషన్ విజయవంతం కావడంతో రాచకొండ సిపి సుధీర్ బాబు ఆదేశం మేరకు బోనాలు అత్యంత వైభవంగా జరిగాయి. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ, శాంతి భద్రతల పర్యవేక్షణలో ప్రజలు పోలీసులకు సహకారం అందించాలన్నారు. నేరాల నివారణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. శాంతి భద్రతల పరిరక్షణకు విఘతం కలిగిస్తే సహించేది లేదని సూచించారు. కాలనీ సభ్యులందరికీ ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానికులు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# ఉరి వేసుకొని వివాహిత ఆత్మహత్య

**ఆత్మహత్య కాదు హత్యనని**
**మృతురాలి తల్లిదండ్రుల ఆరోపణ**



**కోదాడ,ఆగస్టు 7(నినాదం) :** ఉరివేసుకొని వివాహిత ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన కోదాడ పట్టణంలోన చెరువు బజార్ లోగురువారం చోటుచేసుకుంది. స్థానికులు బంధువులు తెలిపిన వివరాల ప్రకారం ... ఉప్పుతల లక్ష్మి (40) ఇంట్లో ఫ్యాన్ కు ఉరివేసుకొని మృతి చెందింది. విషయం తెలుసుకున్న కుటుంబ సభ్యులు సంఘటన స్థలానికి చేరుకొని భర్త శ్రీను భార్యను కొట్టి చంపాడని మృతురాలి బంధువులు ఆరోపిస్తున్నారు. దీంతో విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని మృదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వాసుపత్రికి తరలించారు.సీఐ శివశంకర్ నేతృత్వంలో దర్యాప్తు జరుపుతున్నారు.

**నా బిడ్డను చంపారంటూ తల్లిదండ్రులు ఆరోపణ...?**

నా బిడ్డ ఆత్మహత్య చేసుకునేంత పిరికిది కాదు ఇది ముమ్మాటికీ హత్యనని మృతురాలు తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు. ఈ మేరకు ప్రభుత్వ ఆసుపత్రిలో మృతురాలు భర్త కుటుంబ సభ్యులపై గొడవకు దిగారు. తన బిడ్డను భర్త శ్రీను గత కొన్ని సంవత్సరాలుగా ఇబ్బందులకు గురి చేస్తున్నారని వారు ఆరోపిస్తున్నారు. శ్రీను ఇంకో మహిళతో ఉంటూనే ఆమెను పెళ్లి చేసుకుంటా అంటూ ప్రతిరోజు నా బిడ్డతో గొడవ పడే వారిని, నెల రోజుల క్రితం కూడా నా బిడ్డను కొట్టి ఖమ్మం జిల్లా కూసుమంచి మండలం పెరికా సింగారం తమ ఇంటికి పంపించాడని గుర్తు చేశారు. అల్లుడిని మందలించిన అనంతరం తిరిగి మళ్లీ నా బిడ్డను అత్త వాళ్ళ ఇంటికి పంపించామని తెలిపారు. ఇక ప్రశాంతంగా ఉంటున్నారులే అనుకుంటే ఇప్పుడు నా బిడ్డను చంపి శవం ముందర ఉంచారని వారు కన్నీరుగా విలిపిస్తున్నారు. పూర్తిస్థాయిలో విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని వారు పోలీసులను కోరారు.

# శేరిలింగంపల్లి నియోజకవర్గ అభివృద్దే నా ధ్యేయం


**చైర్మన్ ఆరెకపూడి గాంధీ**



**శేర్లింగంపల్లి ప్రతినిధి, (నినాదం న్యూస్) :** చందానగర్ డివిజన్ అభివృద్ధి లో భాగంగా 3 కోట్ల 33 లక్షల రూపాయలతో సీసీ రోడ్ల నిర్మాణం పనులకు వరద నీటి కాల్వ నిర్మాణం పనులకు పార్క్ ల ప్రహరీ గోడల నిర్మాణం పనులకు శంకుస్థాపన చేసిన గౌరవ చైర్మన్ శ్రీ ఆరెకపూడి గాంధీ చందానగర్ డివిజన్ పరిధిలోని మంజీర పైప్ లైన్ రోడ్డు, శివాజీ నగర్, భవాని పురం కాలనీ, భవాని పురం వికర్ సెక్షన్, శంకర్ నగర్, ఎనక్లేవ్ , ఇక్రిశాట్ కాలనీ, దీప్తి శ్రీ నగర్,అర్జున్ రెడ్డి కాలనీలలో లో రూ. 3 కోట్ల 33 లక్షల రూపాయల అంచనావ్యయం తో నూతనంగా చేపట్టబోయే సీసీ రోడ్ల నిర్మాణం పనులకు వరద నీటి కాల్వ నిర్మాణం పనులకు పార్క్ ల ప్రహరీ గోడల నిర్మాణం పనులకు గౌరవ కార్పొరేటర్ శ్రీమతి మంజుల రఘునాథ్ రెడ్డి గారి తో కలిసి ముఖ్యఅతిథిగా పాల్గొని శంకుస్థాపన చేసిన గౌరవ చైర్మన్ శ్రీ ఆరెకపూడి గాంధీ గారు. ఈ సందర్భంగా చైర్మన్ గాంధీ మాట్లాడుతూ ప్రజల సంక్షేమం మరియు శేరిలింగంపల్లి నియోజకవర్గం కాలనీ ల అభివృద్దే ధ్యేయంగా ప్రజల సౌకర్యార్థం రూ. 3 కోట్ల 33 లక్షల రూపాయల తో మంజీర పైప్ లైన్ రోడ్డు, శివాజీ నగర్, భవాని పురం కాలనీ, భవాని పురం వికర్ సెక్షన్, శంకర్ నగర్, ఎనక్లేవ్, ఇక్రిశాట్ కాలనీ, దీప్తి శ్రీ నగర్,అర్జున్ రెడ్డి కాలనీలలో సీసీ రోడ్ల నిర్మాణం పనులకు వరద నీటి కాల్వ నిర్మాణం పనులకు పార్క్ ల ప్రహరీ గోడల నిర్మాణం పనులకు శంకుస్థాపన చేసుకోవడం జరిగినది అని, శంకుస్థాపన చేసుకోవడం చాలా సంతోషకరమైన విషయం అని, కాలనీ వాసులకు ఉపశమనం లభించింది అని, మౌళిక వసతుల కల్పనకు పెద్ద పీట వేస్తానని చైర్మన్ గాంధీ అన్నారు. సంక్షేమం మరియు అభివృద్ధికి ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుందని గౌరవ ముఖ్యమంత్రివర్యులు శ్రీ రేవంత్ రెడ్డి మార్గదర్శకం లో శేరిలింగంపల్లి నియోకజకర్గంను అన్ని రంగాలలో అభివృద్ధి చేసి ఆదర్శవంతమైన, అగ్రగామి నియోజకవర్గంగా తీర్చిదితానని చైర్మన్ గాంధీ తెలియచేసారు. అదేవిధంగా మౌలిక వసతుల కల్పనకు పెద్ద పీట వేస్తామని, సీసీ రోడ్లు వంటి అభివృద్ధి పనులను నాణ్యత ప్రమాణాలతో చేపట్టాలని ,నాణ్యత విషయంలో ఎక్కడ రాజి పడకూడదని , ప్రజలకు ట్రాఫిక్ రహిత ,సుఖవంతమైన ,మెరుగైన రవాణా సౌకర్యం కొరకు శాయ శక్తుల కృషి చేస్తానని,అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తానని చైర్మన్ గాంధీ గారు చెప్పడం జరిగినది. పనుల్లో జాప్యం లేకుండా త్వరిత గతిన పనులు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని చైర్మన్ గాంధీ అధికారులను ఆదేశించడం జరిగినది , ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యం కలిపిస్తామని ,ప్రజలకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా సుఖవంతమైన ప్రయాణానికి బాటలు వేస్తామని చైర్మన్ గాంధీ గారు చెప్పడం జరిగినది. నియోజకవర్గ అభివృద్ధికి మరియు చందానగర్ డివిజన్ అభివృద్ధికి శాయశక్తులా కృషి చేస్తానని ,అన్నివేళలో ప్రజలకు అందుబాటులోకి ఉంటానని ,మెరుగైన ప్రజా జీవనానికి అన్ని రకాల మౌలిక వసతుల కల్పనకు తనవంతు కృషి చేస్తానని, చందా నగర్ డివిజన్ శేరిలింగంపల్లి నియోజకవర్గాన్ని ఆదర్శవంతమైన నియోజకవర్గంగా తీర్చిదిద్దుతానని చైర్మన్ గాంధీ పునరుద్ఘాటించారు. పార్క్ లను అన్ని విధాలుగా అభివృద్ధి చేసి ప్రశాంత వాతావరణం కల్పిస్తామని, అందరూ విరివిగా మొక్కలు నాటి పార్కులను సంరక్షించే బాధ్యత ప్రతి ఒక్కరిది అని చైర్మన్ గాంధీ గారు తెలియచేసారు. రాబోయే రోజులలో మన శేరిలింగంపల్లి నియోజకవర్గంలో మరిన్ని కాలనీ లలో పార్క్ లను అభివృద్ధి చేసి ఓపెన్ జిమ్ లను ఏర్పాటు చేసి, ప్రజలకు మంచి ఆరోగ్యాన్ని అందించే దిశగా అన్ని చర్యలు తీసుకోవటం జరుగుతున్నదని , ప్రస్తుత జీవన విధానంలో ప్రతి ఒక్కరూ విధిగా వ్యాయామలు చెయ్యటం ఎంతో అవసరమని, ఆరోగ్యం బాగుంటే మనిషి ఏదైనా సాధించగలడని, ఆరోగ్యమే మహా భాగ్యం అని, కాబట్టి ఆరోగ్యం పట్ల శ్రద్ధ అవసరమని గౌరవ చైర్మన్ గాంధీ తెలియచేసారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు, కాలనీ వాసులు, కాలనీల అసోసియేషన్ సభ్యులు,మహిళలు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

# దంచికొట్టిన వాన..

## చంపాపేట్ డివిజన్ అతలాకుతలం



**మహేశ్వరం, ఆగస్టు 7 (నినాదం న్యూస్) :** గత కొన్ని రోజులుగా వడగండ్ల వేడి ముదురుతో ప్రజలు ఉక్కిరిబిక్కిరి అయిన సమయంలో, గురువారం సాయంత్రం ఒక్కసారిగా వర్షం విరుచుకుపడింది. ఉరుములు, మెరుపులతో కూడిన ఈ మోస్తరు నుంచి భారీ వర్షం నగరాన్ని నిమిషాల్లోనే జలదిగ్బంధం చేసింది. ముఖ్యంగా చంపాపేట్ డివిజన్ లో వర్ష ప్రభావం తీవ్రమైంది.

**డిమార్ట్ ఎదుట చెరువు తలపించిన దృశ్యం**

వర్షం పడిన కొద్ది నిమిషాల్లోనే డిమార్ట్ ఎదుట ప్రధాన రహదారి పూర్తిగా నీటితో నిండిపోయింది. అక్కడి దృశ్యం అక్షరాలా ఒక చెరువును తలపించింది. వాహనదారులు నీటిలో ఇరుక్కుపోవడం, పాదచారులు జాగ్రత్తగా అడుగులు వేయడం వంటి సంఘటనలు అనేకంగా చోటుచేసుకున్నాయి.

**ట్రాఫిక్‌కు గందరగోళం పోలీసులు ఫైల్ చేస్తూనే..**



సాయంత్రం కార్యాలయాల నుంచి ఇంటికి వెళ్లే సమయమై ఉండటంతో ట్రాఫిక్ ఉధృతి పెరిగింది. చంద్రన్నగుట్ట, బాలాపూర్ చౌరస్తా, సైదాబాద్, ఓవైసీ, మలక్‌పేట్, సాగర్ రింగ్ రోడ్, కర్మన్ ఘాట్, చంపాపేట్ చౌరస్తాలో గంటల కొద్దీ ట్రాఫిక్ నిలిచిపోయింది. పోలీసులు ట్రాఫిక్ నియంత్రణకు శ్రమించినా వరద నీరు అడ్డు కావడంతో ప్రభావితం చేయలేకపోయారు.

**జిహెచ్ఎంసి హెచ్చరికలు ప్రజలు అప్రమత్తంగా ఉండాలి**

వాతావరణ శాఖ ప్రకారం రానున్న మూడు రోజుల్లో భారీ వర్షాలు కురిసే అవకాశముందని వెల్లడించింది. బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం వల్ల ఈ వర్షాలు కురుస్తున్నాయని పేర్కొన్నారు. జిహెచ్ఎంసి అధికారులు ప్రజలను అప్రమత్తంగా ఉండాలని, నాలాలు, మ్యాన్‌హోల్స్ పొంగే అవకాశం ఉన్నందున అవసరమైన దాకా బయటకు రావొద్దని హెచ్చరించారు.

**అధికారుల నిర్లక్ష్యం పట్ల మండిపాటు**

వర్షపు నీరు బయటకు వెళ్లే మార్గాలు లేకుండా డిమార్ట్ ఎదుట ట్రాఫిక్ గేట్లు నిర్మించడం అనేది పూర్తిగా బాధ్యతారహిత చర్య అని స్థానికులు మండిపడ్డారు. ఈ నేపథ్యంలో భారత్ గోర్ బంజారా సేవ సమితి రాష్ట్ర చైర్మన్ డాక్టర్ జగన్ నాయక్ విస్లావత్ స్పందిస్తూ, "చంపాపేట్ డివిజన్ పరిధిలో అధికారుల నిర్లక్ష్యం వల్ల ప్రతి వర్షానికీ జనజీవనం అస్తవ్యస్తమవుతోంది. డిమార్ట్ వద్ద వేసిన భారీ గేట్ల వల్లే నీటి నిల్వ ఎక్కువైంది. ఇప్పటికైనా వాటిని మార్గం తారుమారు లేకుండా పునర్నిర్మించాలి." అని డిమాండ్ చేశారు.

# కాంగ్రెస్ వైఖరి మారాలి

**బిజెపి జిల్లా అధ్యక్షురాలు గోదావరి అంజిరెడ్డి**
**కానుకుంట నుండి గుమ్మడిదల వరకు రోడ్డు**
**సమస్యపై పాదయాత్ర, ర్యాలీ, నిరసన**




**జిన్నారం ఆగస్టు 7 (నినాదం) :** బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు న్. రాంచందర్రావు పిలుపు మేరకు గుమ్మడిదల మండల కేంద్రంలోని కానుకుంట గ్రామం నుండి గుమ్మడిదల వరకు పార్టీ పిలుపుమేరకు మహా సంపర్క్ అభియాన్ బైఠక్స్, ర్యాలీలు కార్యక్రమంలో భాగంగా మండల పరిధిలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై ర్యాలీలు, పాదయాత్రలు కానుకుంట నుండి గుమ్మడిదల వరకు గురువారం ఉదయం పాదయాత్ర కార్యక్రమాన్ని జిల్లా అధ్యక్షురాలు గోదావరి అంజిరెడ్డి, బిజెపి గుమ్మడిదల మండల అధ్యక్షులు కావలి ఐలేష్ ఆధ్వర్యంలో భారీ ఎత్తున పాదయాత్ర,ర్యాలీలు నిరసన కొనసాగించారు. సందర్భంగా వారు మాట్లాడుతూ... మండలంలో గల ప్రధాన సమస్యల గురించి హైలెట్ చేయడం గురించి కార్యక్రమంను గుమ్మడిదల మండల పరిధిలోని కానుకుంట నుండి గుమ్మడిదల రోడ్డులో పాదయాత్ర, ర్యాలీ నిర్వహించే కార్యక్రమం విజయవంతంగా కొనసాగించారు. జిల్లా రథసారధి గోదావరి మాట్లాడుతూ... ఈ యొక్క కానుకుంట రోడ్డును పలు ప్రభుత్వాలు మారిన కానుకుంట రోడ్డు మాత్రం అభివృద్ధికి నోచుకోలేదని బిఆర్ఎస్, కాంగ్రెస్ దొందు,దొందేనని వారి యొక్క మొండి వైఖరి ధోరణి ఇప్పటికైనా విడాలని, ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం స్పందించి ఈ యొక్క కానుకుంట రోడ్డును నాలుగు లైన్ల రోడ్డు చేయాలని చెప్పేసి డిమాండ్ చేశారు!ఒకవేళ లేని పక్షంలో ఇంకా ఉద్యమాన్ని తీవ్రం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో జిల్లా కిసాన్ మోర్చా ఉపాధ్యక్షులు సామల అంజిరెడ్డి, గుమ్మడిదల మండలం మహిళా మోర్చా అధ్యక్షురాలు సృజనలక్ష్మి, అనిత, మండల ప్రధాన కార్యదర్శి రవీందర్ రెడ్డి, మండల సీనియర్ నాయకులు,రాజిరెడ్డి, యాదగిరి, సత్యనారాయణ,రాంరెడ్డి, సాయికుమార్, భాస్కర్ గౌడ్ రాజశేఖర్ సరి గారి వీరారెడ్డి, భూత అధ్యక్షులు మధు, యాదగిరి, నాగరాజు, జనార్దన్ రెడ్డి, సాయి కుమార్ రెడ్డి, బాల్రెడ్డి, నల్లవల్లి మనోజ్ కుమార్, పార్టీ సీనియర్ నాయకులు గ్రామస్తులు భారీ ఎత్తున పాల్గొన్నారు.

# నినాదం
## తెలంగాణ ప్రాంతీయం
నిఖార్సైన జర్నలిజం

శుక్రవారం 08 ఆగస్టు 2025



# భౌభౌయ్!



## జిల్లాలో కుక్కలతో భయాందోళనలు



**మంచిర్యాల ప్రతినిధి, ఆగస్టు 7 (నినాదం):** మంచిర్యాల జిల్లాలో కుక్కలు బెడద తీవ్రంగా ఉన్నది. కుక్కల సంఖ్య రోజుకు పెరగడం తప్ప తగ్గడం లేదు. వాటిని నియంత్రించే అధికారులు ఉదాసీనంగా ఉండడంతో ప్రభుత్వంపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. శునకాలు వీరంగం సృష్టిస్తున్నాయి. ఏదో ఒక ప్రాంతంలో వీధి కుక్కలు చెలరేగిపోతున్నాయి. జనంపై దాడి చేసి తీవ్రంగా గాయ పరుస్తున్నాయి. నియంత్రణ చర్య లపై అధికారుల ఏమాత్రం దృష్టి సారించడం లేదు. ఎక్కడబడితే అక్కడ చికెన్, మటన్ దుకాణాల్లోని వ్యర్థాలను హోటల్లు టిఫిన్ సెంటర్లోని వ్యర్థాలు ఎక్కడ పడితే అక్కడ పారేయడంతో వాటిని తిని బతుకుతున్నాయి. కొన్నిచోట్ల నడుచుకుంటూ వెళ్లే వారి చేతిలో సంచులను లాక్కుని ప్రయత్నం చేస్తున్నాయి. ఏ చిన్న గ్రామంలో చూసిన పదుల సంఖ్యలో సంచరిస్తూ భయపెడుతున్నాయి. ప్రధాన రహదారులు, వీధులు, కాలనీల్లో ఏ వీధిలో చూసినా కుక్కలు గుంపు లుగా దర్శనమిస్తున్నాయి. పగలు, రాత్రి తేడా లేకుండా పాదచారులు, వాహనాలపై దాడి చేస్తున్నాయి. దీంతో వాటిని చూసి చిన్నారులు. మహిళలు, వృద్ధులు వీధుల్లో ఒంట రిగా తిరగడానికి భయపడిపోతున్నారు. కుక్కలు దాడి చేసి తీవ్రంగా గాయపరుస్తు న్నాయని అధికారులకు విన్న వించినా ఎలాంటి చర్యలు చేపట్టకపో వడం పలు విమర్శలు దారి తీస్తుంది.

**చిన్నారికి గాయాలు..**

క్యాతనపల్లి పట్టణంలోని గద్దె రాగడి కి చెందిన చిన్నారి లక్ష్మి (6) ఇటీవల ఇంటి ముందు ఆడుకుంటుంది. చిన్నారిపై కుక్కలు ఒక్కసారిగా దాడి చేశారు. దీంతో చిన్నారికి గాయాలయ్యాయి. కుటుంబ సభ్యులు గుర్తించి మంచిర్యా లలోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్స అందించారు. కొన్ని రోజులగా కుక్కలు స్వైర విహారం చేస్తున్న అధికా రులు పట్టించుకోవడంలేదని స్థానికులు వాపోయారు

# విధులు నిర్వహించని ఉపాధ్యాయులపై తక్షణమే చర్యలు తీసుకోవాలి

- వేంకటేశ్వర్ రావు ఉపాధ్యాయున్నీ విధుల నుంచి తొలగించాలి.
- డిఈఓను సస్పెండ్ చేయాలి
- తెలంగాణ ప్రజా ఫ్రంట్ జిల్లా అధ్యక్షుడు పీక కిరణ్ డిమాండ్



**మల్హర్ ఆగస్టు07 (నినాదం):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మల్హర్ మండలం కేంద్రం తాడిచర్లలో పత్రిక విలేకరుల సమావేశంలో తెలంగాణ ప్రజా ఫ్రంట్ జిల్లా అధ్యక్షుడు పీక కిరణ్ మాట్లాడుతూ. భూపాలపల్లి జిల్లా,మల్హర్ రావు మండలం పెద్దతూండ్ల గ్రామంలోని ప్రభుత్వ జిల్లా పరిషత్ పాఠశాలలో ఇంగ్లీష్ ఉపాధ్యాయుడుగా విధులు నిర్వహిస్తున్న పిన్నింటి వేంకటేశ్వర్ రావు గత మూడేళ్ళుగా పాఠశాలకు రాకుండా ప్రయివేటు వ్యాపారాలు చూసుకుంటూ, ప్రభుత్వ సెలవుల్లో మాత్రమే వేతనం పొందుతున్న అతన్ని వెంటనే విధుల్లో నుంచి తొలగించి,అతనికి కొమ్ము కాస్తున్న జిల్లా డిఈఓను సస్పెండ్ చేయాలని తెలంగాణ ప్రజా ఫ్రంట్ జిల్లా అధ్యక్షుడు పీక కిరణ్,గురువారం ప్రభుత్వానికి, జిల్లా కలెక్టర్ కు విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా మాట్లాడారు ప్రభుత్వం చేపట్టిన మ్యాచువల్ ట్రాన్స్ ఫర్ లో భాగంగా 21, జూన్,2022లో జాయిన్ అయిన వేంకటేశ్వర్ రావు 2024 జూన్ 12 వరకు దాదాపు 28 నెలలుగా లాంగ్ లివ్ పెడుతూ,ఆయన స్థానంలో వేరే ఉపాధ్యాయులను జాయిన్ కాకుండా వేకెన్సీ ఇవ్వకుండా చదువుల్లో విద్యార్థులకు నష్టం చేసిన, ఇతగాడి చరిత్రను స్థానిక ప్రధానోపాధ్యాయుడు, ఎంఈఓ లకు జిల్లా డిఈఓ కు పంపిన ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని మండిపడ్డారు. ఉపాధ్యాయ వృత్తికి మచ్చ తెచ్చే ఇతనివద్ద నుంచి జిల్లా విద్యాధికారి మామూళ్లు తీసికొని చూసిచూడనట్లుగా చేయడం సరికాదన్నారు. అటు ప్రయివేటు వ్యాపారాలు చేసుకుంటూ, ఇటు ప్రభుత్వ ఉద్యోగాన్ని కాపాడుకుంటూ ప్రభుత్వాన్ని మోసం చేస్తూ వస్తున్న ఇతనికి జిల్లా స్థాయి విద్యాశాఖ అధికారులు వతాస్తు పలకడంపై జిల్లా కలెక్టర్ స్పందించి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఇలాంటి ఉపాధ్యాయులు ఉండడం,అదికూడా మూడేళ్ళుగా విద్యాశాఖ నిద్రమత్తులో జోగడం విస్మయానికి గురిచేస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో యుఐఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షుడు అక్కల బాపు యాదవ్. ఆదివాసి హక్కుల పోరాట సంఘీభావ వేదిక కో కన్వీనర్ అయితే బాపు. తుడుం దెబ్బ జిల్లా నాయకుడు దయ్యం పోచయ్య తదితరులు పాల్గొన్నారు.

# సమస్యల వలయంలో మైనార్టీ గురుకుల పాఠశాలలు

**వనపర్తి ప్రతినిధి, ఆగస్టు 7 (నినాదం)** వనపర్తి జిల్లా కేంద్రంలో ఉన్న మైనార్టీ రెసిడెన్షియల్ పాఠశాలలు, కళాశాలల్లో నెలకొన్న సమస్యలతో విద్యార్థులు సతమతమవుతున్నారు. గురువారం ఆవాజ్ కమిటీ ఆధ్వర్యంలో మైనార్టీ గురుకుల పాఠశాలలు, కళాశాలను సందర్శించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ లను, విద్యార్థులను సమస్యలు అడిగి తెలుసుకుని పరిసరాలను పరిశీ లించారు. ఈ సందర్భంగా ఆవాజ్ రాష్ట్ర అధ్యక్షు డు ఎండి.జబ్బార్ మాట్లాడుతూ జగత్ పల్లి శివారులో ఉన్న మైనార్టీ బాలుర రెసిడెన్షియల్ పాఠశాలలో 340 మంది విద్యార్థులు ఉన్నారని, బాత్రూంలు తక్కువగా ఉండడంతో విద్యార్థులు నిత్యం ఇబ్బందులు పడుతున్నారని, అందులో దుర్గంధం, దుర్వాసన వస్తున్నదని చెప్పారు. బాత్రూం లకు తలుపులు లేక గోన సంచులు కట్టి వాడుతున్నారని పేర్కొన్నారు. ఫ్లోరైడ్ వాటర్, ఉప్పునీరు విద్యార్థులు వాడుతుండడం వల్ల గజ్జి, తామర, టైఫాయిడ్, మలేరియా వంటి వ్యాధులు వస్తున్నాయని వివరించారు. ఈ పాఠశాల అద్దె భవనంలో కొనసాగుతున్నదని, రేకుల షెడ్డులో



పాఠశాల నడవడంతో వేడిని విద్యార్థులు తట్టుకోలేకపోతున్నారని, దోమలు అధికంగా ఉన్నాయని చెప్పారు. జిల్లా కేంద్రంలోని జూనియర్ కళాశాల ఆర్ట్స్ బిల్డింగులో బాలికల పాఠశాల నడుస్తున్నదని, ఇందులో 348 మంది విద్యార్థినిలు చదువుకుంటున్నారని తెలిపారు. బాత్రూంలు సక్రమంగా లేవని, పాత బిల్డింగ్ ఉండడంతో వెలుతురు, గాలి రావడంలేదని, అన్నం మెత్తగా ఉండడంతో విద్యార్థినిలు తినలేక పోతున్నారని, నాణ్యమైన సన్నబియ్యం సరఫరా చేయాలని చెప్పారు. జూనియర్ కళాశాలల లో 120 మంది విద్యార్థులు ఉన్నారని, ఈ కళాశాల విద్యార్థులకు ఆడుకునేందుకు గ్రౌండ్ లేదని, దీంతో విద్యార్థులు ఆటలకు దూరమవుతున్నారని చెప్పారు. ఒకే చోట చదువు, తిండి, వసతి ఉండడంతో ఇబ్బందులు పడుతున్నారని తెలిపా రు.

## కమ్ముకున్న నిర్లక్ష్యం..
### -కనిపించని ప్రమాద సూచిక




**మంచిర్యాల ప్రతినిధి, ఆగస్టు 7 (నినాదం):** దూర ప్రాంతాల నుంచి వచ్చే వాహనదారులకు రహదారి సూచికలు ఎంతగానో ఉపయోగపడతాయి. రాత్రి సమయంలో ప్రమాదాలు జరగకుండా గుర్తులు సహాయ పడుతాయి. జాతీయ రహదారులపై ప్రమాదాలు జరగకుండా బ్లాక్ స్పాట్ లను గుర్తించి చర్యలు తీసుకోవలసిన అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. శ్రీరాంపూర్ జీఎం కార్యాలయం సమీపంలో జాతీయ రహదారి 63 అనుకొని ప్రమాద నివారణ కోసం ఏర్పాటు చేసిన ప్రమాద సూచిక బోర్డు ను చెట్ల కొమ్మలు కమ్మేశాయి. ఫలితంగా బోర్డు కనిపించడం లేదు. అంతేకాకుండా చెట్ల కొమ్మలు రోడ్డును ఆక్రమించి భారీ వాహనాలకు అడ్డుగా మారాయి. చెట్ల కొమ్మలు వాహనాలకు తగులుతున్నాయి.సంబంధిత అధికారులు స్పందించి రోడ్డుపై ఉన్న చెట్ల కొమ్మలు తొలగించి ప్రమాద సూచిక కనిపించేలా చర్యలు తీసుకోవాలని వాహనదారులు కోరుతున్నారు.

## కాంగ్రెస్ నాయకుల ఖబడ్దార్
### మా జోలికొస్తే ఊరుకోం
- -తరిమి తరిమి కొట్టుతాం
- -ఆదివాసీ మహిళ ఎమ్మెల్యే పై మీ రౌడీయిజమా
- -నా పై దాడి యత్నించిన శ్యాం నాయక్ పై చర్యలు తీసుకోవాలి.
- -బీఆర్ఎస్ ఎమ్మెల్యే కోవలక్ష్మి



**ఆసిఫాబాద్,ఆగస్టు 7 (నినాదం న్యూస్):** కాంగ్రెస్ నాయకుల ఖబడ్దార్. మా జోలికొస్తే ఊరుకోబోము. తరిమి తరిమి కొట్టుతామని బీఆర్ఎస్ ఎమ్మెల్యే కోవలక్ష్మి కాంగ్రెస్ ఆసిఫాబాద్ నియోజకవర్గ ఇన్చార్జి శ్యాం నాయక్ ని ఉద్దేశించి ఘాటుగా హెచ్చరించారు. గురువారం ఆసిఫాబాద్ పట్టణంలోని జన్కాపూర్ రైతు వేధికలో రేషన్ కార్డుల పంపిణీలో ఇద్దరి మధ్య జరిగిన వాగ్వివాదం అనంతరం ఎమ్మెల్యే మీడియాతో మాట్లాడారు ఆదివాసీ మహిళ ఎమ్మెల్యే పై మీ రౌడీయిజం చేయిస్తారని.. అధికారిక కార్యక్రమంలో ఎం మాట్లాడాలో తనకు తెలుసని.. కాంగ్రెస్ వాళ్లు నాకు చేప్పే అవసరం లేదన్నారు. ఎక్కడినుంచో వలస వచ్చి మా పై దౌర్జన్యాలు చేస్తావా.. ఇన్ని రోజులు ఎంవీఐగా ఉండి వాహనాలను దోపిడీ చేసిన నువ్వు..! ఇప్పుడు ఎమ్మెల్యే అయి జనాలను దొచుకోవాలని చురుస్తున్నాడు. ఈ జన్మలో నువ్వు ఆసిఫాబాద్ ఎమ్మెల్యే కావు అని ఎద్దేవా చేశారు. మహిళ ఎమ్మెల్యే నైనా తనపై దాడికి యత్నించి శ్యాం నాయక్ పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. దిని పై జిల్లా ఇన్చార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు కు సైతం ఫిర్యాదు చేయనున్నట్లు ఎమ్మెల్యే పేర్కొన్నారు.

## పిడుగు పడి 7 మూగజీవాల మృతి



**ఆసిఫాబాద్,ఆగస్టు 7 (నినాదం న్యూస్):** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా తిర్యాణీ మండలంలోని కైరుగూడ. లక్ష్మి పూర్ గ్రామాల్లో గురువారం పిడుగు పడి 7 మూగజీవాలు మృతి చెందాయి. సమీపంలోని అటవీ ప్రాంతంలో మేత కెళ్ళి సాయంత్రం తిరిగి వస్తుండగా ఒక్కసారిగా మెరుపులు ఉరుములతో కూడిన పిడుగు పశువుల మందపై పడింది. దీంతో అక్కడిక్కడే 7 మూగజీవాలు మృతి చెందాయి. నైతం రఘు. సెడ్మక సముద్రం బాయి.ఆత్రం లింగారావు. వెడ్మ ప్రవీణ్. మాడావి దినకర్. నైతం పొల్లు గిరిజన రైతుల మూగజీవాలు ఉన్నాయి.

## ముందస్తు రాఖీ పండుగ వేడుకలు

**మల్హర్ ఆగస్టు 07( నినాదం):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మల్హార్ మండలం కేంద్రం తాడిచర్ల గ్రామపంచాయతీ పరిధిలోని రామారావు పల్లి, ఎస్సీ కాలనీ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలల యందు రాఖీ పండుగ వేడుకలు ప్రధానోపాధ్యాయులు పద్మ మేడం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది.

# అందుబాటులో అన్ని రకాల మందులు

### కలెక్టర్ కుమార్ దీపక్



**మంచిర్యాల ప్రతినిధి, ఆగస్టు 7 (నినాదం)** జిల్లాలోని ప్రభుత్వ ఆసుపత్రులు, సామాజిక, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. గురువారం జిల్లాలోని దండేపల్లి మండల కేంద్రంలో గల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి వార్డులు, మందుల నిల్వలు, రిజిస్టర్లు, పరిసరాలను పరిశీలించి రోగులతో ఆసుపత్రిలో అందిస్తున్న సదుపాయాలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం వైద్య రంగాన్ని బలోపేతం చేస్తూ అన్ని ప్రభుత్వ ఆసుపత్రులలో ప్రజలకు అవసరమైన సదుపాయాలు కల్పించడంతో పాటు మందుల నిల్వలను అందుబాటులో ఉంచి వైద్య సేవలు అందించడం జరుగుతుందని తెలిపారు. వైద్యులు, సిబ్బంది విధుల పట్ల సమయపాలన పాటించాలని, ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ వైద్య సేవలు అందించాలని తెలిపారు. ఆసుపత్రి, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని తెలిపారు. కర్ణపేట గ్రామంలోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాన్ని సందర్శించి పాఠశాలలో తరగతి గదులు, వంటశాల, రిజిస్టర్లు, పరిసరాలను పరిశీలించారు. విద్యార్థులకు మెనూ ప్రకారం సకాలంలో పౌష్టిక ఆహారం అందించాలని, విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని తెలిపారు. విద్యార్థులకు నాణ్యమైన విద్య బోధన అందించాలని, ఉపాధ్యాయులు విధుల పట్ల సమయపాలన పాటించాలని, తరగతిలో వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు.

## ఎన్ఎస్పీ క్యాంపు స్కూల్ విద్యార్థులకు పెన్నులు, పెన్సిల్స్, బిస్కెట్స్, క్రేయాన్స్ అందేజేత



**మిర్యాలగూడ ఆగస్టు 7( నినాదం ):** పేద విద్యార్థులు చదివే ప్రభుత్వ పాఠశాలలకు మౌలిక సదుపాయాలకల్పన కొరకు ఇతోధికంగా సహాయం చేయడానికి ప్రతీ ఒక్కరు ముందుకు రావాలని క్యాంపు ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు భాష్యా నాయక్ అన్నారు. గురువారం బ్రహ్మదేవర సంతోష్, మీనా దంపతుల పాప అన్విత 2 వ పుట్టిన రోజు సందర్భంగా గురువారం MPPS NSP Camp నందు 120 మంది విద్యార్థులకు పెన్సిల్స్, పెన్స్, క్రేయాన్స్, బిస్కెట్లు అందజేశారు. విద్యార్థులు మంచిగా చదువుకొని పాఠశాలకు, తల్లితండ్రులకు మంచి పేరు తీసుకురావాలని అన్నారు. విద్యార్థులు మంచిగా చదువుకొని ఉన్నత స్థాయికి ఎదిగి పేద విద్యార్థులకు సహాయం అందించాలని కోరారు.సంతోష్, మీనా దంపతులు మాట్లాడుతూ విద్యార్థులకు సహాయం అందించడం చాలా సంతోషం ఇచ్చిందని తెలిపారు. ఉపాధ్యాయ బృందం వారికి ధన్యవాదాలు తెలిపింది.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సుదర్శన్ రెడ్డి,లక్ష్మి నారాయణ, జానయ్య, ఉషారాణి, ఉమా మహేశ్వరీ, యుగంధర్, నరేష్ బిక్షపమ్మ, మరియు సిబ్బంది భూలక్ష్మి, మదారమ్మ, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.


## కొత్త రేషన్ కార్డులకు బియ్యం పంపిణీ చేయాలి
### -ఏఐటీయూసీ, సిపిఐ నాయకుల డిమాండ్

**వనపర్తి ప్రతినిధి, ఆగస్టు 7 (నినాదం) :** కొత్తగా మంజూరైన రేషన్ కార్డులకు బియ్యం పంపిణీ చేయాలని ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షుడు శ్రీరాం, సిపిఐ పట్టణ కార్యదర్శి రమేష్ డిమాండ్ చేశారు.గురువారం వనపర్తి జిల్లా కేంద్రంలోని సిపిఐ కార్యాలయంలో విలేకరుల




సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జూన్, జూలై, ఆగస్టు నెలల సన్నబియ్యాన్ని జూన్ 30 వరకు పంపిణీ చేశారన్నారు. పంపిణీ చేసిన అనంతరం జిల్లాలోని 325 రేషన్ షాప్ లో బియ్యం మిగిలిపోయాయని అన్నారు. ఇటీవల జిల్లా అంతట 7005 కొత్తరేషన్ కార్డులను ప్రభుత్వం పంపిణీ చేసిందన్నారు. వారు బియ్యం కోసం ఎదురుచూస్తున్నారని, షాపూర్ లో ఉన్న బియ్యం నిల్వలను కొత్త రేషన్ కార్డులకు పంపిణీ చేయాలన్నారు. మళ్లీ సెప్టెంబర్ లో బియ్యం పంపిణీ చేస్తామని చెబుతున్నారని, అంతవరకు షాపుల్లో ఉన్న బియ్యం పురుగు పట్టి పోతాయన్నారు. ఖరీఫ్ సాగు మొదలైందని, కేఎల్ఐ, భీమా, జూరాల కాల్వలకు నీళ్లు వదిలినా పూడిక వల్ల చివరి ఆయకట్టుకు నీరు అందటం లేదన్నారు. డి-27 ప్యాకేజీ డిస్ట్రిబ్యూషన్ కాలువలకు, డి-28 కాల్వకు నీరు రావడం లేదన్నారు. పూడిక తొలగించి నీళ్లు ఇవ్వాలన్నారు. 35 శాతం మంది రైతులకు రుణమాఫీ కాలేదని, వారికి బ్యాంకులు పంట రుణాలు ఇవ్వడం లేదని, రుణమాఫీ చేయాలన్నారు.

## విద్యార్థుల పఠన సామర్థ్యాలను పెంపొందించాలి
### -అదనపు కలెక్టర్ దీపక్ తివారి




**ఆసిఫాబాద్,ఆగస్టు 7 (నినాదం న్యూస్):** ప్రభుత్వ పాఠశాలలలో విద్యార్థుల పఠన సామర్థ్యాలను పెంపొందించాలని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) దీపక్ తివారి అన్నారు. గురువారం జిల్లాలోని వాంకిడి మండలం ఇందాని గ్రామంలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను సందర్శించి వంటశాల, ఆహారం నాణ్యత, హాజరు పట్టికలు, తరగతి గదులు, పరిసరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలలు, సంక్షేమ వసతి గృహాలలో విద్యార్థిని విద్యార్థులకు అవసరమైన సకల సదుపాయాలను కల్పిస్తూ నాణ్యమైన విద్యను అందించేందుకు చర్యలు తీసుకుంటుందని తెలిపారు. ఈ క్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థుల హాజరు శాతాన్ని పెంచి విద్యార్థుల పఠన సామర్థ్యాలను పెంపొందించాలని తెలిపారు. విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో విద్యాబోధన చేయాలని, తరగతిలో వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. మెనూ ప్రకారం సకాలంలో పోషక విలువలు కలిగిన ఆహారాన్ని, శుద్ధమైన త్రాగునీటిని అందించాలని, విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## పరిమితికి మించి ప్రయాణం ప్రమాదం



**మంచిర్యాల ప్రతినిధి, ఆగస్టు 7 (నినాదం):** వాహనాల్లో పరిమితికి మించి ప్రయాణం చేయడం ప్రమాదకరమని నస్పూర్ ఎస్సై ఉపేందర్ రావు పేర్కొన్నారు. గురువారం కమ్యునిటీ పోలీసింగ్ లో బాగంగా ఆక్స్ఫర్డ్ స్కూల్ నందు ప్రవేటు స్కూల్ బస్ డ్రైవర్స్ తో ట్రాఫిక్ రూల్స్ పై అవగాహన కల్పించారు. డ్రైవర్స్ అందరు డ్రైవింగ్ లైసెన్స్ తప్పనిసరిగా కలిగి ఉండాలని పేర్కొన్నారు.స్కూల్ బస్సు కు ఇన్సూరెన్స్ పిట్నెస్ మరియు పొల్యూషన్ సర్టిఫికేట్ కలిగి ఉండాలని తెలిపారు. బస్సు లో సీట్ల సామర్థ్యం మేరకు స్కూల్ పిల్లలను కూర్చోపెట్టాలని పేర్కొన్నారు. మద్యం త్రాగి స్కూల్ బస్సులు నడపరాదని హెచ్చరించారు.ట్రాఫిక్ చట్టం గురించి స్కూల్ బస్సు డ్రైవర్లకు అవగాహన కల్పించారు.

## పిడుగు పాటుకు ఇద్దరికి గాయాలు



**కొమురం భీం ఆసిఫాబాద్ ప్రతినిధి, ఆగస్టు 07 (నినాదం):** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కౌటాల మండలం బోదంపల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇంటి నిర్మాణ పనుల వద్ద పిడుగు పడి అదే గ్రామానికి చెందిన ఇద్దరు యువకులకు గాయాలు అయ్యాయి. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. బోదంపల్లి గ్రామానికి చెందిన దోని అభిషేక్, పులబోయిన మల్లేశ్, శంకర్ పిల్లర్ గుంతలను మట్టితో పూడ్చి వేసే పనిలో ఉన్నారు. గురువారం మధ్యాహ్నం 2 గంటల ప్రాంతంలో ఒకేసారి ఉరుములు మెరుపులతో కూడిన వర్షం కురిసి పిడుగు పడడంతో మల్లేశ్ ఎడమ కాలికి గాయాలు కాగా, పక్కనే ఉన్న అభిషేక్ స్పృహ తప్పి పడిపోవడంతో సమీపంలోని రాడ్ అభిషేక్ తలకు తగిలి గాయమైంది. వారితోపాటు పనిచేస్తున్న శంకర్ కు ఏ ప్రమాదం జరగలేదు. వెంటనే కుటుంబ సభ్యులు గమనించి పిడుగుపాటుకు గురైన మల్లేష్, అభిషేక్ ను కౌటాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి, అక్కడి నుంచి కాగజ్నగర్ ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. ప్రస్తుతం ఇద్దరి ఆరోగ్యం నిలకడగా ఉందని కుటుంబ సభ్యులు తెలిపారు. బాధితులను ఆస్పత్రిలో బీజేపీ మండల అధ్యక్షుడు కుంచాల విజయ్, మాజీ ఎంపీటీసీ సభ్యుడు దుర్గం మోతిరాం పరామర్శించారు.

## ప్రపంచ ఆదివాసి దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలి



**కొమురం భీం ఆసిఫాబాద్ ప్రతినిధి, ఆగస్టు 07(నినాదం):** ఈ నెల 9వ తేదీన ప్రపంచ ఆదివాసీ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలని ఉట్నూర్ సమగ్ర గిరిజన అభివృద్ధి సంస్థ ప్రాజెక్టు అధికారి ఖుష్బూ గుప్తా అన్నారు. గురువారం కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) దీపక్ తివారి, ఆసిఫాబాద్ నియోజకవర్గ శాసన సభ్యులు కోవ లక్ష్మి, జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి రమాదేవి లతో కలిసి ఆదివాసి సంఘాల నాయకులు, అధికారులతో సమా వేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రాజెక్టు అధికారి కుష్బూ గుప్తా మాట్లా డుతూ ప్రపంచ ఆదివాసీ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించేందుకు తొమ్మిది తెగల నాయకులు సహకరించాలన్నారు. కార్యక్ర మానికి హాజరయ్యే వారికి భోజన వసతులు కల్పించడం జరుగుతుందని తెలిపారు. సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించి ఆది వాసి సంస్కృతిని ప్రపంచానికి తెలియపరచాలని అన్నారు. ప్రపంచ ఆదివాసి దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించాలని, ఆ దిశగా సంబంధిత శాఖల అధికారులు, ఆదివాసీ సంఘాల నాయకులు సమన్వయంతో కృషి చేయాలన్నారు. ఈ సందర్భంగా ఆదివాసీ నాయకులు వేడుకలకు హాజరయ్యే ప్రజలను, సాంస్కృతిక బృందాలను తీసుకురావడంలో వాహన ఖర్చులను సమగ్ర గిరిజనాభివృద్ధి సంస్థ భరించాలని కోరారు. అనంతరం ఆదివాసి దినోత్సవం సంబంధిత గోడ ప్రతులను ఆవిష్కరించారు. రాజ్ గోండ్ సేవా సమితి జిల్లా అధ్యక్షులు మడావి శ్రీనివాస్, నాయకులు సిడాం అర్జు, కుడ్మెత మారుతి, మడావి నర్సింగ్ రావు, పెందూర్ సుధాకర్, ఆత్రం భీమ్రావు, ఆత్రం సంతోష్, మర్సుకోల సరస్వతి, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## విదేశాలకు వెళ్తున్న స్నేహితుడికి వీడ్కోలు



**మంచిర్యాల ప్రతినిధి, ఆగస్టు 7 (నినాదం):** శ్రీరాంపూర్ కు చెందిన జనగామ సమ్మయ్య ఆస్ట్రేలియాలో స్థిరపడ్డాడు. ఇటీవల శ్రీరాంపూర్ ఏరియాలో జరిగిన భగత్ సింగ్ విద్యా మందిర్ పూర్వ విద్యార్థుల 1983-2013 పదవ తరగతి బ్యాచ్ ల ఆత్మీయ సమ్మేళనానికి హాజరయ్యారు. గురువారం తిరుగు ప్రయాణంలో 1996 97 బ్యాచ్ పదవ తరగతి స్నేహితులు ఘనంగా సన్మానించి వీడ్కోలు పలికారు. ఈ కార్యక్రమంలో మిత్రులు తలారి శంకర్, రేణుక, శంకర్,గజ్జి రమేష్,జల్లి సంజీవ్,గాజుల శ్రీను,రాదండి లక్ష్మి, డి.సరళ, కె. సరిత పాల్గొన్నారు